తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
07 ఆగష్టు 2025
పేజీలు : 8


### బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఢిల్లీలో ధర్నా




- బీసీ బిల్లును ఆమోదించే వరకు మా పోరాటం ఆగదు
- బిజెపి బిఆర్ఎస్ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ జంతర్ మంతర్ లో ఆగస్టు 5, 6, 7 తేదీలలో తెలంగాణ కాంగ్రెస్ ధర్నా చేపట్టింది. బీసీ ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నా చేస్తున్నామన్నారు. బీసి అంశాన్ని బీజేపీ పట్టించుకోవడం లేదని బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోందన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లుపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలని కోరామని ఇప్పటి వరకు సమాధానం రాలేదని చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హామీ బీసీ బిల్లుపై తీర్మానం చేశామన్నారు. బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారని కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పోరాటంవల్లే జనగణన కులగణన జరుగుతుందని చెప్పుకొచ్చారు. 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తామన్నారు. బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ దీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారని ఈ దీక్షకు కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, జ్యోతిమణి సెన్నిమలై, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎస్పీ, శివసేన, ఎన్సీపీ ఎంపీలు సంఘీభావం తెలిపారని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి వత్తాసు పలుకుతూ బీసీల ఆత్మగౌరవాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీకి బీసీల విషయంలో కనువిప్పు కావాలని బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇప్పుడు సాధించుకోకపోతే భవిష్యత్తులో చాలా కష్టం అని దేశవ్యాప్తంగా బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీలో జరిగిన బీసీ ధర్నాలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంఎ సిరాజ్ ఖాన్, బొడ్డుపల్లి సైదులు, మేకల శ్రీనివాస్ యాదవ్, పంగ యాదయ్య, ముచ్చర్ల ఏడుకొండలు, హనుమంతు వెంకటేష్ గౌడ్, నారాయణ, రామ్ సింగ్, మారుపాకల సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, గోవింద్ యాదవ్, యాదయ్య గౌడ్, అంగిరేకుల నాగభూషణం, పున్న వెంకటేశ్వర్లు, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.




## గుడిపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

- ఫారెస్ట్ అధికారులు తమ భూములను సాగు చేసుకోకుండా అడ్డుపడు తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు
- విన్యూ అధికారులు న్యాయం చేయాలంటూ రైతుల డిమాండ్

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఆగష్టు 06(జనంసాక్షి)** గుడిపల్లి మండలం ఘాట్ నెమలిపురం గ్రామానికి చెందిన దళితుల (మాదిగలు) భూమిని సాగు చేసుకోకుండా కందకాలు తవ్వి ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గుడిపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసులు పెట్టి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. ఈ సందర్భంగా వారు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుడిపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సర్వే నెంబర్లలో 45,46,47 మరియు 32,36 ల మీద రెవెన్యూ అధికారులు సర్వే చేసి మా భూములు మాకు ఇప్పించాలని వారు అన్నారు. ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలో గతంలో రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించిన కూడా ఫలితం లేకపోగా,దీన్ని ఆసరాగా చేసుకున్న ఫారెస్ట్ అధికారులు మా భూములను లాక్కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు గుడిపల్లి మండల తహసిల్దార్ మధుహాసిని కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దేవరకొండ కార్యదర్శి కంబాలపల్లి ఆనంద్,ఉమ్మడి పి.ఏ.పల్లి మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,గ్రామ రైతులు బుర్రి రామలింగయ్య,చంద్రమౌళి,ఎల్లేష్,శంకర్, లోకేష్,ధనంజి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

**- ఆర్ఎంపీ వైద్యుని నిర్వాకం - వైద్యునిపై కేసు నమోదు**





**మునగాల, ఆగస్టు 6 (జనంసాక్షి):** జ్వరంతో బాధపడుతున్న వ్యక్తికి మండల కేంద్రానికి చెందిన ఆర్.ఎం.పి తెలిసి తెలియని వైద్యం చేయడం కారణంగా మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మునగాల ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన గోవింద వెంకటేశ్వర్లు (35) గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా అతని భార్య శిరీష మండల కేంద్రంలోని ఆర్ఎంపి వైద్యుడు చంద్రమౌళి దగ్గరకు తీసుకువచ్చింది. ఆర్ఎంపీ వైద్యునికి తెలిసి తెలియని వైద్యం కారణంగా వెంకటేశ్వర్లకు చేసిన చికిత్స వికటించడంతో అతని పరిస్థితి విషమించింది. వెంటనే వెంకటేశ్వర్లు తమ్ముడు వీరబాబు సాయంతో కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే వెంకటేశ్వర్లు చనిపోయాడు. అనంతరం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేవలం ఆర్ఎంపీ వైద్యం కారణంగా మాత్రమే తన అన్న మృతి చెందాడని మునగాల ఎస్సైకు ఫిర్యాదు చేయగా ఆర్ఎంపి వైద్యుడు చంద్రమౌళి మీద మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా కోదాడ ప్రభుత్వాసుపత్రిలో వెంకటేశ్వర్లు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారని ఎస్ఐ తెలిపారు. మునగాల, బరాఖత్ గూడెం గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మోతే, నడిగూడెం ఎస్సైలు పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# సాంస్కృతిక విప్లవ ప్రజాసేనాని 'గద్దర్' కు నివాళి



**టేకులపల్లి, ఆగస్టు 6(జనంసాక్షి):** జననాట్య మండలి వ్యవస్థాపకుడు, ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షాపరుడు ప్రజాయుద్ధ నౌక అమరుడు కామ్రేడ్ గద్దర్ అన్నకు తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పక్షాన ఘనంగా నివాళులు అర్పించారు. రామటెంకి అశోక్ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఈ సంస్మరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతెన సంజీవరావు పాల్గొని మాట్లాడారు. అమరుడు కామ్రేడ్ గద్దర్ అన్న విప్లవోద్యమ ఉద్యమ మొదటి తరానికి చెందిన వ్యక్తిగా, ఆనాటి విప్లవోద్యమం జననాట్యమండలి (జేఎన్ఎం)ని గద్దర్ నాయకత్వంలో ఏర్పాటు చేసి తన మిత్ర బృందమైన అమరులు దయన్న,డప్పు రమేష్ ,%ఒ% సంజీవ్ తదితరులతో జతకట్టి ఆట పాట మాట ద్వారా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తో పాటు, మహారాష్ట్ర, చత్తీస్గడ్, జార?ండ్, ఒరిస్సా తదితర అనేక ప్రాంతాలలో జననాట్యమండలి ద్వారా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల్ని చైతన్యవంతం చేసి విప్లవోద్యమాలవైపు చూసేలా చేశారు.కారంచేడు, చుండూరు తదితర ప్రాంతాలలో అగ్రవర్ణాల చేతిలో అత్యంత కిరాతకంగా అత్యగావించబడిన దళితుల పక్షాన పోరాడి నిలిచి అనేక కళారూపాలుప్రదర్శించి అగ్రకుల భూస్వాముల గుండెల్లో వణుకు పుట్టించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అదేవిధంగా నాటి పీపుల్స్ వార్ పార్టీ-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చలలో కామ్రేడ్ గద్దర్ అన్న పాత్ర మరువలేనిదన్నారు. తదనంతరం తొలి మలి దశ ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో గద్దర్ అన్న కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు లో క్రియాశీల పాత్ర పోషించారు. దీని వెలుగులోనే ఏర్పడిన "తెలంగాణ ప్రజా ఫ్రంట్"(టీపీఎఫ్) కు మొదటి అధ్యక్షుడిగా బాధ్యతలను భుజానెత్తుకొని గోదావరి నది పరివాహక ప్రాంతాలైన ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు పాదయాత్ర విజయవంతం గా నిర్వహించి తన ఆట పాట మాటల ద్వారా ఉద్యమాన్ని ఉధ్రుతలూగించాడు.గంగమ్మ గంగమ్మ కోలు ఘనమైన గంగా కోలు అంటూ గోదారమ్మపై, సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో లచ్చుమమ్మ నువ్వు చిన్నబోయి కూర్చున్నా వెందు కమ్మో ఎందుకమ్మా, నన్ను కన్న తల్లులారా తెలుగు తల్లి బిడ్డలారా నీ ప్రాదాలకు వందనాలు అమ్మో అంటూ, ముఖ్యంగా బండెనక బండి గట్టి 16 బండ్లు గట్టి ఏ బండిలో పోతావు కొడకో నైజాము సర్కరోడా నీ గోరి కడతాం కొడకో నైజాము సర్కరోడా.. అంటూ ప్రజల్ని చైతన్య వంతం చేసేవాడు. ఈ ప్రయాణంలో అమరుడు కామ్రేడ్ గద్దర్ అన్న పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కాల్పులు జరపగా తను చని పోయేంతవరకు తన శరీరంలో ఉన్న ఆతూటా వళ్ళనే చివరకు అకాల మరణం చెందడం విషాదకరం.ఇలా అమరుడు కామ్రేడ్ గద్దర్ అన్న ఎన్నో ఒడిదుడుకలను, ఎత్తుపల్లాలను అధిగ మిస్తూ విప్లవోద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులను సంపాధించుకున్న అరుదైన వ్యక్తులలో కామ్రేడ్ గద్దర్ అన్న ఒకరుగా నిలుస్తారు. ప్రజా కలలు ,ప్రజా పోరాటాలు, విప్లవోద్యమాలు ఉన్నంత కాలం కామ్రేడ్ గద్దర్ అన్న అమరుడిగా, చిర స్థాయిగా నిలిచే ఉంటారని మెంతెన సంజీవరావు స్పష్టం చేశారు. కామ్రేడ్ గద్దర్ అన్నకు తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కమిటీ పక్షాన ఉద్యమాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ (%ూఖీ%) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు వీరభద్రం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్, టీపీఎఫ్ నాయకులు బానోత్ లక్పతి, బొమ్మెర లాలయ్య, పోతురాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నాయకున్ని కోల్పోయాం : అయోధ్యకు సిపిఐ నేతల ఘన నివాళి





**ఖమ్మం (జనంసాక్షి)** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య మరణంతో కమ్యూనిస్టు పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయిందని సిపిఐ నేతలు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ నాయకుడు బొల్లోజు అయోధ్య మృత దేహాన్ని ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్కు తీసుకు వచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దాబ్బాయి), సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఎస్కె సాబీర్పాషా, సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద రెడ్డి తదితరులు అయోధ్య పార్థివ దేహంపై పూలమాలలు వేసి -నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే ఎర్ర జెండా పట్టిన అయోధ్య తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే పని చేశారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచిన నాయకుడన్నారు. అనేక అటుపోట్లను తట్టుకుని నిలబడిన అయోధ్య భూ పోరాటంలో పాల్గొని వందలాది ఎకరాల భూ పంపిణీ చేశారని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మణుగూరు ప్రాంతంలోని -వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నిర్మాణం కోసం అయోధ్య విశేష కృషి చేశారని ఆయన తెలిపారు. 1980 దశకంలో -అప్పటి పీపుల్స్ వార్ బెదిరింపులకు సైతం అయోధ్య భయపడలేదని హేమంతరావు తెలిపారు. సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచేవారని సమస్యల పరిష్కారం కోసం తాను ఎంచుకున్న మార్గంలో తుదివరకు పోరాడే వారన్నారు. ఆయన మరణం పేద ప్రజలకు, హక్కుల కోసం పోరాడే వారికి తీవ్ర నష్టమని ఆయన తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పునరంకితమవుతామన్నారు. నివాళులర్పించిన వారిలో పాకాలపాటి లలిత రాజేశ్వరి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, -మిరియాల రంగయ్య, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ముత్యాల సత్యనారాయణ, పలువురు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల భవనం శంకుస్థాపన



**మునగాల, ఆగస్టు 6 (జనంసాక్షి):** టిఎస్జిఆర్ఈఏ మండల శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల భవనాన్ని రాష్ట్ర టిఎస్జిఆర్ఈఏ శాఖ ఉపాధ్యక్షులు ఆర్. సీతారామయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల భవనం కేవలం సంఘ కార్యక్రమాలకే కాకుండా సామాజిక, సామూహిక, చిన్న చిన్న ఫంక్షన్లకు కూడా ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి ఎ. లక్ష్మీ నర్సింహారావు, జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యన్. సుదర్శనరెడ్డి, బి.రాంబాబు, వివిధ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు, నల్లపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, పందిరి నాగిరెడ్డి, అంకతి అప్పయ్య, నాగిరెడ్డి, ఉప్పల యుగంధర్, కాసర్ల కోటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, స్టాలిన్ రెడ్డి, వేమూరి సత్యనారాయణ, మునగాల శాఖ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ ధర్నాలో ఎమ్మెల్యే జారెతో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నాలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో పాటు దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. 42%.బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ తన గాత్రంతో పాట పాడుతూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోను బోయిన శ్రీనివాసరావు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, తుమ్మ రాంబాబు.కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో గిరిజన రైతు తులస్య మృతి



**టేకులపల్లి, ఆగస్టు 6(జనంసాక్షి):** ప్రతిరోజు అందరితో కలిసి మెలిసి ఉంటూ, ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఆప్యాయంగా తిరిగే వ్యక్తి సడన్గా చనిపోవడంతో ఆ గ్రామంతో పాటు, బంధు వర్గం, ఆయా గ్రామాల స్నేహితులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళితే... టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన గిరిజన రైతు మాలోత్ తులసియా నాయక్(64) బుధవారం ఉదయం మంచం లో పడుకుని ఉండగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో తుది శ్వాస విడిచాడు. చనిపోయే కంటే అర్ధగంట ముందు ఉదయం 6:30 గంటలకు ఇంట్లో నుంచి బయటకు యూరిన్ కి వెళ్లారని, మంచినీళ్లు తాగి పడుకున్నాడని, అపస్మారక స్థితిలో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో స్థానిక గ్రామీణ వైద్యుని పిలవడంతో అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తులసియా గతంలో టిడిపి పార్టీలో చురుకైన పాత్ర పోషించేవాడు. బోడు, కొప్పురాయ్ లో వ్యవసాయం చేసుకుంటూ కొంతకాలం అక్కడే జీవనం గడిపాడు. స్థానిక అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సంబంధాలు బాగా ఉండేవి. ఆయన మృతితో మండలంలోని పలువురు ప్రముఖులు ఆయన భౌతికాయాన్ని సందర్శించి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. మృతుని కుమారుడు సిఆర్పిఎఫ్ సైనికుడిగా జమ్ము కాశ్మీర్లో విధులు నిర్వహిస్తున్నారు కుమారుని తండ్రి చివరి చూపు కోసం దహన సంస్కారాలు గురువారం నిర్వహించనున్నారు.

# ప్రజాయుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలు

**మునుగోడు ఆగస్టు 06 (జనంసాక్షి)** ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలు మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వనం లింగయ్య ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. గద్దర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రజానాట్యమండలి కళాకారులు, ముక్తకంఠంతో ఆటపాటల నడుమ ప్రతి కళాకారుడు కృషి చేస్తామని,కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్రమానికి ఆకర్షణీయంగా తల్వార్ తాత(కొప్పు సంజీవ) తోకార్యక్రమం నిర్వహించి పలువురిని మెప్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు రడం నరసింగరావు,మేడి సైదులు,గంట నగేష్, బొలుగూరి ఉపేందర్, మాల్గ యాదయ్య,బోల్లగిరి రవి, తదితరులు పాల్గొన్నారు.





## పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన బోడు పోలీసులు

**టేకులపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):**
మండలంలోని లచ్చగూడెం గ్రామం ఊరు చివరలో గల మామిడి తోటలో బుధవారం సాయంత్రం కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని బోడు పోలీసులకు సమాచారం అందడంతో బోడు ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా అట్టి ప్రదేశంలో లచ్చగూడెం గ్రామానికి చెందిన చీమల ప్రసాద్, దొడ్డ రాజేష్ , కాలం భాను ప్రకాష్, దొడ్డ వసంతరావు, కిష్టారం గ్రామానికి చెందిన వేప హనుమంతు రావులను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి పాయం సత్యం, దొడ్డ ముక్తేష్, జబ్బ కళ్యాణ్ అనే వ్యక్తులు పారిపోయారు. దొరికిన వ్యక్తుల వద్ద నుండి 3200/- నగదును, 5 సెల్ ఫోన్లు , 4 మోటార్ సైకిల్ ను సీజ్ చేసి, 8 మంది వ్యక్తులపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు..

## పోరాట యోధుడిని కోల్పోయాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య మృతి బాధాకరం
- రావులపల్లి రవి కుమార్





భద్రాచలం ఆగష్టు 06 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఏజెన్సీ కమ్యూనిస్టు పోరాట యోధుడి ని కోల్పోయామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతి చాలా బాధాకరమని అన్నారు. భద్రాచలం సిపిఐ కార్యాలయంలో జరిగిన సంతాప సభలో అయోధ్య చిత్రపటానికి రావులపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ జెండాను నాయకులు మీసాల భాస్కరరావు అవనతం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి అయోధ్య చేసిన కృషి మరువలేనిది అన్నారు. సూర్యాపేటలో తన కుమార్తె ఇంట్లో నివాసం ఉండి ఉదయమే హైదరాబాద్ కు పయనమయ్యారు. సూర్యాపేట వన్ టౌన్ పరిధిలో ఎ వి కాలేజ్ సమీపంలో ఉన్న ప్రధాన రహదారి స్పీడ్ బ్రేకుల వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందుగా వెళుతున్న లారీ స్పీడ్ బ్రేకల వద్ద కాస్త నెమ్మదిగా వెళ్ళటంతో వెనుక నుంచి వస్తున్న ఆయోధ్య వాహనం లారీని ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో అయోధ్య అక్కడికక్కడే మృతిచెందగా డ్రైవర్ రమేష్ కు గాయాల పాలైనట్లు తెలిపారు. దాదాపు 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ కీలక నేతగా అయోధ్య ఎంతో గుర్తింపు పొందారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ ఉపాధ్యక్షులుగా కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక సిపిఐ నేతగా ఉంటూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా పనిచేశారు. అయోధ్య మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లాను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, అయోధ్య చూపిన మార్గాన్ని ముందుకు తీసుకెళుతూ ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మా రెడ్డి శివాజీ, ఎస్వీఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, మహేష్, కంభం మెట్టు శ్రీనివాస్, రామారావు, శోభన్, వేణు, సత్తినేడు సాయిరాం, సాయి శివ, బాలరాజు, రాము, మహిళ నాయకులు కుమారి, ఉమా, రమణక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు




**బోనకల్, ఆగస్టు 6 (జనంసాక్షి):** బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం నాడు స్థానిక పోలీస్ డిపార్ట్ మెంట్ , కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బోనకల్ మండల ఎస్సై పొదిల వెంకన్న హాజరయ్యారు. ఆయన కళాశాల విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఎవరైనా తాము సైబర్ నేరానికి గురి అయ్యామని గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాల కు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఈవ్ టీజింగ్ కు పాల్పొద్దని సూచించారు. క్రమశిక్షణ తో మెలగటం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించటం , లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యంఅని సూచించారు. అదేవిధంగా ఆచార్య జయశంకర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ ను తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాథన్ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తిరుపతిరావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల విద్యార్థులు,మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ బర్మ స్వామి, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**కొండమల్లేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరీకుంట తండా గ్రామంలో బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ బర్మ స్వామి నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు చందు సాద్ స్వామి, బావోజిల సమక్షం లో ఘనంగా నిర్వహించారు. గౌరి కుంట తండా గ్రామంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు అయ్యారు. గ్రామ ప్రజలందరూ దేవాలయ ప్రారంభం సందర్భంగా కఠిన ఉపవాస దీక్షలు పాటించారు. దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరాం, మాజీ సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్ల నాయక్, రమావత్ రమేష్ నాయక్, రమావత్ కృష్ణ, పెద్దిశెట్టి సత్యం, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లీశ్వరి కృష్ణ, శివ, అనిత, చంటి, బద్రు నాయక్, ఇందర్, రాములు, హనుమంతు, పాపా నాయక్, కిషన్, భగవాన్, స్వామి, సురేష్, విజేందర్, జైల్ సింగ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హలో ఆదివాసీ - చలో బోడు

**ఈ నెల 9న బోడులో ఆదివాసి దినోత్సవ భారీ ర్యాలీ**
**తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణ**



**టేకులపల్లి, ఆగస్టు 6(జనంసాక్షి):**
ఈ నెల 9న ఆదివాసి దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండల పరిధిలోని బోడు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆదివాసుల పోరాట హక్కుల సమితి తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివాసులు అడవి తల్లి ముద్దుబిడ్డలు భారతదేశానికి మూలవాసులు నీతికి నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం. ప్రాచీన చరిత్రకు సంస్కృతి, సాంప్రదాయాలకు నిదంబరతకు నిలువెత్తుటద్దం అని ఈ సందర్భంగా అన్నారు.ఈ ఆదివాసులు 70 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మా మను గడ కోసం అస్పృత్వం కోసం అల్లాడిపోతున్నార న్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో 5 వెలు తెగలకు చెందిన 40 కోట్ల జనాభా ఉంది,6700 ల భాషలను మాట్లాడుతున్నారు, మనదేశంలో 461 రకాల ఆదివాసి తెగల్లు 92 శాతం వరకు అటవీ ప్రాంతంలో నివసిస్తున్నారు,1982 సంవత్సరం ఆగస్టు 9న జెనీవాలలో ఐక్యరాజ్యసమితి ఆదివాసి హక్కుల కోసం మానవ హక్కుల మేధావులతో అంతర్జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 23, డిసెంబర్, 1994 సంవత్సరంలో 49/214 తీర్మానం ద్వారా ప్రతి సంవత్సరం ఆగస్టు 9ను అంతర్జాతీయ దినంగా ప్రకటించిందన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా మనం జరుపుకుంటామని వారు తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై లంబాడి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వారు మండిపడినారు. అదేవిధంగా ఇంకోసారి మాట్లాడితే లంబాడి నాయకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించినారు. గుమ్మడి కాయ దొంగ అంటే ఉలిక్కి పడ్డట్లు, న్యాయ పరంగా సమీక్ష చేసి అసలు నిజం చెప్పమని తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టులో పిటిషన్ వేస్తే లంబాడాలు ఇంత ఉలిక్కి పాటు పడడం ఎందుకో అని ప్రశ్నించారు.అంటే వారికి తెలుసు, న్యాయ పరంగా వారి ఎస్టి హోదాకు చట్ట బద్దత లేదని,నిజంగా వారికి చట్ట బద్ధతమైన ఎస్టి హోదా ఉంటే భయమెందుకు? వారికి చట్ట బద్ధతమైన ఎస్టి హోదా ఉంటే వారు కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించ వచ్చు కదా అని అన్నారు. గత 45 సంవత్సరాలుగా అక్రమంగా ఎస్టి హోదా అనుభవిస్తున్నారని ఆదివాసి సంఘాలు అనేక ఉద్యమాలు చేసిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఏ ఈ డబ్ల్యూ సి ఏ,ఆధార్ సొసైటీ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.బాధ్యత గల ప్రజాప్రతినిధిగా, ఆదివాసి జాతి శ్రేయస్సు కొరకు తెల్లం వెంకట్రావు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయమని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరడం జరిగిందన్నారు.తెల్లం వెంకట్రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, మంద బలం చూసి బరి తెగించి బెదిరింపులకు పాల్పడితే, గిరి గీసి మరి ఆదివాసులు పోరాడుతారని, చేతనైతే ఆదివాసులు కోరుతున్న చట్ట బద్ధతమైన డిమాండ్ సహకరిస్తూ లంబాడాలు ఎస్టి హోదా విషయమై ప్రభుత్వంతో కొట్లాడి నిజ నిజాలు తెలుసుకోవాల న్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ఈ నెల 9న బోడు గ్రామానికి ఆదివాసీలు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుంజ సురేష్, రాంప్రసాద్, నాగయ్య, సంతోష్,సూరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు మేలు

### బోనకల్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**బోనకల్ , ఆగస్టు 06,(జనంసాక్షి):** మధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోనకల్ –1 సెక్టార్ నందు బోనకల్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి, మాట్లాడుతూ తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి,శిరీష, నాగమణి, రత్నకుమారి , ఆయాలు, పలువురు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ స్థలం కొరకు సబ్ కలెక్టర్‌కు వినతి

**బూర్గంపహాడ్ ఆగస్టు 06 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో ఫంక్షన్ హాల్ స్థలం కొరకు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ కి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉంటే అది గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు. ప్రజా ప్రతినిధుల మద్దతు గ్రామ ప్రజల తరపున ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో మాజీ రోటరీ క్లబ్ గవర్నర్ డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, రెడెం రవీందర్ రెడ్డి, రెడెం కోటి రెడ్డి, పిల్లలమర్రి సుధాకర్, సమర సింహ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఫంక్షన్ హాల్ అవశ్యకత చాలా ఉందని, దీని నిర్మాణానికి సబ్ కలెక్టర్ తగిన స్థలాన్ని కేటాయించి సహాయం చేయాలని కోరారు. ఈ విజ్ఞప్తిని పరిశీలించి గ్రామ ప్రజల కష్టాలను తీర్చడానికి త్వరగా స్థలాన్ని కేటాయించాలని సబ్ కలెక్టర్ ని వారు సవినయంగా కోరారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించిన భద్రాచలం బిజెపి

**భద్రాచలం ఆగస్టు 06 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్, భారత ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక రెవెన్యూ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, యూబి రోడ్డు, మసీదు రోడ్డు నందు ప్రచారం నిర్వహించి, నిరుపేదలకు, చేతి పని వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అంతేగాక ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకాలను 50 కుటుంబాల వారికి వివరించి వారిచే కట్టించడం జరిగినది. సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని, తెలియని వారు తమను సంప్రదించి పథకాలను పొందాలని అన్నారు. ప్రతిరోజు మీకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్. మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, బోడా సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు. మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, ములిసేట్టి నిఖిల్, అన్నం సాయి లక్ష్మణ్, వనమా ఎంకన్న, సాయి, హిజ్జాడ గిరీష్. మండల మహిళా మోర్చా నాయకులు నాగ రామా దేవి, ఎం సుధారాణి, పట్నాల రవికుమారి, చిట్టమ్మ, నారాయణమ్మ, యువ మోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముచ్చవరంలో తల్లిపాల వారోత్సవం ర్యాలీ



కల్లూరు ఆగస్టు 06(జనం సాక్షి) కల్లూరు మండలం ముచ్చవరం లో అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల దినోత్సవం వేడుకలు బుధవారంఘనంగా నిర్వహించి తదుపరి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని, తెలిపారు. ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితాం తం అనారోగ్య సమస్యలు రావని, తల్లులకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాదాబత్తుల రూప , అంగన్వాడి టీచర్ లు సులోచన, శైలజ, వెంకటలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్త లు, గ్రామం ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి.. డిఎం&హెచ్ఓ

### గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్





**కల్లూరు ఆగస్టు 06 (జనం సాక్షి):** వర్షాకాలం సీజన్ లో గ్రామాల్లో దోమల ఉధృతి పెరిగి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, సీజనల్ వ్యాధుల నియంత్రణ కు ,పరిసరాల పరిశుభ్రత పై ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని డాక్టర్ నవ్య కాంతను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కళావతి భాయ్ ఆదేశించారు. మండల కేంద్రం కల్లూరు లోని ఎన్ఎస్పి క్యాంపస్ ఆవరణలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్ బుధవారం సందర్శించారు. గత రెండు రోజులుగా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు కిచిడి ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలనిమిత్తం చేరారు. అస్వస్థత కు గురైన విద్యార్థులకు వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించడంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా విద్యార్థులు ఆరోగ్యంగా క్షేమంగా బయటపడ్డారు. అదేవిధంగా హాస్టల్ పరిసరాలను, వంటగదిని, స్టోర్ రూమ్, ఆర్ ఓ వాటర్ ట్యాంక్ ను, పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అస్వస్థత గురైన గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులకు అందించిన వైద్య సేవలు గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ , వైరల్ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు . ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తూటికాడ ధాటికి చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుముఖం

### ఖరీఫ్ చివరలో సాగునీటి ఎద్దడి - అధికారుల నిర్లక్ష్యం పట్ల రైతుల ఆగ్రహం



**చంద్రుగొండ, ఆగస్టు 6 (జనంసాక్షి):** ఈ ఖరీఫ్ సీజన్ చివరి నాటికి చెరువుల్లో నీరు తూటి కాడలు పెరిగిపోవడంతో నీటి నిల్వలు తగ్గి రైతుల పొలాలకు అవసరమైన సాగునీరు అందే పరిస్థితి కనపడటం లేదు . చెరువుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణంగా తూటికాడ అనేక చెరువుల్లో విస్తృతంగా పెరిగిపోవడమేనని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాలలోని చెరువులలో తూటికాడ అనునిత్యం పెరుగుతోంది. ఖరీఫ్ సీజన్ చివరి నాటికి పంటలకు అవసరమైన నీరు లేక పోవడం వల్ల పంటలు ఎండిపోతున్నా యని, వేలాది రూపాయలు పెట్టుబడి వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం కారణం**

తూటికాడను తొలగించేందుకు సంబంధిత నీటి పారుదల, పంచాయితీ శాఖలు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ చివరలో నీటి అవసరం అత్యంత కీలకమైన సమయంలో చెరువుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం అనేది ఆందోళనకరం.తగిన చర్యలు తీసుకోవాలి. చెరువుల్లో నీటి నిల్వలను కాపాడేందుకు తూటికాడను శాస్త్రీయంగా తొలగించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దీనికోసం ప్రత్యేక బృందాలు నియమించి, తూటికాడను శుభ్రపరచాలని, లేదంటే రబీ సీజన్‌కు నీటి కొరత మరింత తీవ్రంగా ఉంటుందని రైతులు హెచ్చరిస్తున్నారు.



**రైతు మరకాల సత్తిరెడ్డి**

"తూటికాడ వల్లే మా చెరువుల్లో నీరు నిలవడం లేదు. అధికారులు స్పందించకపోతే పెద్ద నష్టం కలుగుతుంది. దయచేసి తక్షణమే చర్యలు తీసుకోండి," చంద్రుగొండ మండల కేంద్రంలోని శనగచెరువు లో విపరీతంగా పెరిగిన తూటి కాడ తొలగించండి.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్

## ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**మధిర, ఆగస్టు 06 జనం సాక్షి:**
స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ స జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తుది శ్వాస వరకు పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు , పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వైవి అప్పారావు, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు ,మాజీ వార్డ్ కౌన్సిలర్, ధీరావత్ ,మాధవి, ముత్తవరపు ప్యారి, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, లంకెమళ్ళ నాగేశ్వరరావు, అబ్దుల్ ఖురేషి, ఆరుద్ర కొండలరావు, నాగులవంచ రామారావు, కోటా కోటేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, నాయక్ వేల్పుల శ్రీను, షేక్ జాన్ సైదా, షేక్ మౌలాలి, అద్దంకి నాగరాజు, షేక్ మదార్, మేడిద రవికుమార్ ,బెజం కిరణ్, సంపసాల కొండ ,ఆవుల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



బోనకల్ మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



కోదాడ తెలంగాణ దీపస్తంభం ఆచార్య జయశంకర్ అని కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అన్నారు. బుధవారం ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.



తుంగతుర్తి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు గద్దర్ రెండవ వర్ధంతి, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించారు





మిర్యాలగూడ తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అడుగుజాడల్లో పయనిద్దామని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి పిలుపునిచ్చారు.



మిర్యాలగూడ తొలితరం, మలితరం తెలంగాణా ఉద్యమకారుడు, సిద్ధాంతకర్త, విద్యావేత్త, సామాజిక కార్యకర్త, తెలంగాణా ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి పేర్కొన్నారు.





తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



సూర్యాపేట తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించి ప్రజలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మన నీళ్లు, నిధులు,నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.



భువనగిరిలో డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం



తెలంగాణ ఉద్యమ నిర్మాత, ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం రామన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి ఎంపీడీవో రాములు పూలమాలవేసి నివాళులర్పించారు.



తుంగతుర్తి తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహజ్ఞాని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు బుధవారం. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ఛాంపియయన్ షిప్ ట్రోఫి గెలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

**ఖమ్మం, (జనం సాక్షి):** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ ఫోటీలలో అండర్-12 బాలుర కటా విభాగంలో ఎస్.కె.ఉబ్మెద్ బంగారు పతకాన్ని,




ఎస్.కె.రిహాన్ సిల్వర్ మెడల్ అండర్%-%12 బాలికల విభాగంలో బి.దీక్షిత బంగారు పతకాన్ని, అండర్%-%10 బాలుర విభాగంలో ఎన్.పృథ్వీరాజ్ బంగారు పతకాన్ని సాధించారు. రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు సౌత్ ఇండియా స్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌షిప్ ట్రోఫిని కూడా కైవసం చేసుకొని ప్రముఖుల అభినందనలు పొందడం జరిగింది. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి ట్రోఫి, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. 12, 10 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో సౌత్ ఇండియా ఛాంపియన్‌షిప్ ట్రోఫిని గెలుచుకోవటం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

## లిస్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం, ఆగస్టు 06, (జనంసాక్షి) :** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ కి రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు..

**పెనుబల్లి, ఆగస్ట్ 6 (జనంసాక్షి)**
రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్14క్రికెట్ ట్రోఫీకిఆడేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్లిన రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న ఈ పోటీల్లో రమేష్ స్కై స్కూల్ పెనుబల్లి 15 మంది విద్యార్థులు క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం కొత్తగూడెం వెళ్లారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్ బాబు, కరెస్పాండెంట్ కే లలిత భవాని, టీం కోచ్ మారుతి శ్రీను, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న.. స్థానిక ఎస్సై కే రాజీవ్ రెడ్డి

**కనగల్, ఆగస్టు 6 (జనంసాక్షి)**
సైబర్ నేరాలపై మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు కనగల్ ఎస్సై కె రాజీవ్ రెడ్డి



అవగాహన కల్పిస్తూ. సోషల్ మీడియాలో రకరకాల కంపెనీలు పుట్టుకొస్తూ వాటిలో పెట్టుబడి పెడితే రెండింతలు ఇస్తామని మోసం చేయడం, అలాగే ఆన్లైన్ బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడం , డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్, ఏపీకే లాంటి సైబర్ నేరాలు జరుగుతున్నాయని ఇలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ప్రత్యేకంగా విద్యార్థులు మోసం చేసే కంపెనీలు పట్ల వారి తల్లి దండ్రులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ థామస్ య్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**మధిర, ఆగస్టు 06 జనంసాక్షి:**
మధిర మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనిధి కాలేజ్ నందు బుధవారం సైబర్ నేరాలపై మధిర టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టౌన్ ఎస్సై కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సప్ ఫేస్బుక్ లో వచ్చే అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దని అటువంటి లింకుల కు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మరీ ముఖ్యంగా సోషల్ మీడియా లో అనవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాల్పడుతున్నట్లు వీటిపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిబ్బంది పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## టేకులపల్లి మోడల్ స్కూల్‌లో స్క్రాప్ వేలం పాటకు ఆహ్వానం

**పెనుబల్లి, ఆగస్ట్ 6(జనం సాక్షి)**
పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్లో విరిగిపోయిన ఇనుప వస్తువుల, ప్లాస్టిక్ వస్తువుల చిరిగిన పుస్తకాల యొక్క విడిభాగాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు గురువారం పాఠశాలలో వేలంపాట నిర్వహించ నున్నట్లు ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ టీ బి రూపస్ తెలియ చేశారు . ఆసక్తిగల కొనుగోలుదారులు నేడు పాఠశాల కు వచ్చి సంప్రదించాలన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

### విద్యార్థినిలకు అందించే భోజనంలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

### కుప్పెనకుంట్ల బీసీ బాలికల హాస్టల్ ను పరిశీలించిన, విద్యార్థిని లతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర నాయకులు దయానంద్

**పెనుబల్లి, ఆగస్ట్ 6(జనంసాక్షి)**
సంక్షేమ హాస్టళ్ల లొ విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపించినా, తాజా కూర గాయలు, నిత్యవసర సరుకులు వాడకపోయినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు, బుదవారం పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల బీసీ బాలికల హాస్టల్ ను పరిశీలించారు, ఈ సందర్భంగా దయానంద్ హాస్టల్ గదులను, పరిసరాలను పరిశీలించారు, అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థినలతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి హాస్టల్ లో ప్రతి రోజు భోజన సమయం లో వంట గదిలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలి అని, నాణ్యమైన కూరగాయలు, నిత్యావసర సరుకులు వాడాలి అని వంట మెస్రికి, ప్రధాన ఉపాధ్యాయులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలుచేశారు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల చిన్నారులకు నాణ్యమైన భోజనం, చదువు అందించాలి అని ఉద్దేశం తో డైట్ చార్జీలు, క్యాస్మోటిక్ చార్జీలు ఎన్నడూ లేని విధంగా ముఖ్య మంత్రి రేవంత్



రెడ్డి ఆధ్వర్యంలో పెంచటం జరిగిందని అన్నారు, విద్యార్థుల పట్ల దృఢ సంకల్పంతో సంక్షేమ హాస్టల్ లో ప్రవేశపెట్టిన మేనూను తూచా తప్పకుండా అమలు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కల్లూరుఏ ఎం సి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమరాజు



సీతారామారావు,కీ సర శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, చిన్న స్వామి, గూడూరు మాధవ రెడ్డి, దొంతు మాధవ, పిల్లి నవజీవన్, మిట్టపల్లి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ విద్యార్థులు..

**ట్రోఫీ గెలుచుకున్న సందర్భంగా విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ..**

**విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించారు : పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్..**





**మిర్యాలగూడ ఆగస్టు 6 (జనంసాక్షి).**
మిర్యాలగూడ పట్టణం లోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో నిర్వచించిన క్రికెట్ టోర్నమెంట్ (లిటిల్ ఛాంపియన్ ట్రోఫీ) లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగుడ విద్యార్థులు ఫైనల్ చేరుకొని విజయం సాధించి ట్రోఫీని గెలుచు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థు లను శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ట్రోఫీలో అద్భుతంగా ప్రదర్శన కనబరిచిన పాఠశాల విద్యార్థులు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ యోగిరామ్,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాయి కిరణ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, స్వామి, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ, రాణి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య,మీనా, భవాని, సీమ, నస్రీన్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడమ కాలువ ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి

**లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షులు, సిపిఎం మండలకార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి**



**వేములపల్లి, ఆగస్టు 06(జనంసాక్షి):**
నాగార్జున సాగర్ ఎడమ కాలపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాల నిర్వహణను ప్రభుత్వమే నిర్వహించాలని లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షులు, సిపిఎం వేములపల్లి మండలకార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఉన్నటువంటి ఎత్తిపోతలపథకాల ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆధునీకరణలో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ లకు మోటార్లు పంపులు పైప్ లైన్లు ట్రాన్స్ ఫార్మర్ వరకు మాత్రమే మరమత్తులు చేపట్టడం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు చేపట్టి ఎనిమిది ఏళ్ళు గడిచినప్పటికీ ఎత్తిపోతల పథకాల, కాలువలు, తూములు కట్టల మరమ్మత్తులు చేయకపోవడం, పనులు చేపట్టి 8 ఏళ్ళు అవుతుండటంతో తరచూ ఎత్తిపోతల పథకాల మోటర్లు పంపులు,స్టార్టర్లు, ట్రాన్స్ ఫార్మర్ లు చెడిపోతున్నాయన్నారు. ప్రతి ఎత్తిపోతల పథకంలో పంపులు మోటార్లు స్టార్టర్లు సగానికి పైగాచెడిపోయి ఉన్నాయన్నారు. ఎత్తిపోతల పథకాల మోటార్లను మరమత్తులు చేసేందుకు ఊడదీసిఉండగా అవి నడిచే పరిస్థితిలేదన్నారు. వీటిని మరమ్మతులు చేయాలంటే లక్షలాది రూపాయలు అవుతాయని సంబంధిత అధికారులుదృష్టికితీసుకవెళితే మేము మరమ్మతులకు అంచనాలు వేస్తున్నాము కానీ నిధులు మంజూరు కావాలంటే ఈఎన్ సి కార్యాలయంలో పరిధిలో ని పెంటారెడ్డి కమిటీ పరిశీలించి అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని దీనికి మూడు నెలల సమయం పడుతుందని కమిటీ ఆమోదం తెలిపిన తర్వాతనే మరమ్మతులకు టెండర్లు పిలిచే అవకాశం ఉన్నందున మేము ఏంచేయలేని పరిస్థితి ఉందని, ప్రస్తుతం మీకు నీరు కావాలి అంటే మరమ్మతులు రైతుల ేబాగుచేయించు కోవాలని అధికారులు చేతులెత్తేస్తున్నారని ఆయన తెలిపారు. ఎత్తిపోతల పథకాల మరమ్మతు లకు లక్షలాదిరూపా యలుఅవుతా యని కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం వచ్చాక ఎత్తిపోతల పథకాల భవిష్యత్తు మారుతుందని రైతులు భావించారని, రైతుల ఆశలు అడియాసాలు కాగా కనీసం పట్టించుకోకుండా వదిలేస్తారని అనుకోలేదని రైతులు అంటున్నారని, రైతులు డబ్బులు వసూలు చేసి మరమ్మతులు చేసుకోవాలంటే బోరు బావులు ఉన్నాయి అనే సాకుతో ఎవరు సహకరించే పరిస్థితి లేదన్నారు. వాస్తవంగా సాగునీరు అవసరమైన రైతు లు చివరి ఆయకట్టులో ఉన్నారని మాక సకాలంలో నీరు రావు ముందు ఉన్న రైతులు నీరు పెట్టుకుంటారు రిపేరు వస్తే మాత్రం డబ్బులు మీము ఇవ్వాల అంటున్నారన్నారు. ఎత్తిపోతల పథకాల మరమత్తులకు రైతాంగం సహకరించే పరిస్థితి కనిపించపోవడం వలన ప్రభుత్వమే ఎత్తిపోతల మరమ్మతులకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించా లని, ఇక్కడ సంబంధిత అధికారులకు ఈఎన్ సి కమిటీతో సంబంధం లేకుండా స్థానిక అధికారు లకు మరమ్మతులు చేయించుటకు అధికారాలు కల్పించే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఎత్తిపోతల పథకాలు నడిపించ డానికి కనీసం కాంట్రాక్టు పద్ధతిలోనైనా సిబ్బంది నియమిస్తూ ప్రభుత్వమే లిఫ్ట్ లను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రైతులు బొమ్మగాని ఎల్లయ్య,సోమనబోయిన సైదులు ఉయ్యాల వెంకన్న వడ్డేగాని నాగయ్య, సోమనబోయిన నాగయ్య, లింగయ్య, ఎరుకలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు దాతల సహకారం

కొండమల్లేపల్లి, ఆగస్టు 6(జనంసాక్షి):
చిన్న అడిశర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దాతలు ఇంద్రకంటి వినయ్ కుమార్ రెడ్డి 50 మంది విద్యార్థులకు టై, బెల్టులు విరాళంగా అందజేశారు. అదేవిధంగా పోతురాజు వెంకటేశ్వర్లు పాఠశాలకు బీరువాను అందించారు. మూడవత్ శంకర్ పాఠశాలకు ప్లాస్టిక్ కుర్చీలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాత పిల్లి మల్లేష్ గతంలో విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు, ఉచిత యూనిఫామ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నీల స్వరాజ్యలక్ష్మి, రాజేష్, ఉపాధ్యాయులు రవికుమార్, తులసి తదితరులు పాల్గొన్నారు.





# సాముల శివారెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**హుజూర్ నగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి కీ ఇటీవల కాలుకి గాయమై చిన్న శాస్త్ర చికిత్స జరిగి హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సాముల శివారెడ్డిని ఆయన నివాస గృహంలో హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆయన యోగ క్షేమాల్ని అడిగి తెలుసుకున్నారు. బుధవారం సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిరోజులు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకొని, ప్రజాక్షేత్రంలోకి అడుగు వేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, అబ్దుల్ మజీద్, కోలమట్టయ్య, బొడ్డు గోవిందరావు, పి.రామ్మూర్తి, చిన్నం శ్రీనివాస్, బంటు సైదులు, ఎస్కే ముస్తఫా , ఇట్టి మల్ల బెంజిమెన్, భార్గవ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పై అవగాహన కార్యక్రమం



**హుజూర్ నగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
ఈనెల 11 న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ ఎంపీడీవో ఆఫీసు నందు పాఠశాల, అంగన్వాడి ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం , ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు




**భువనగిరి, ఆగష్టు 6(జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో స్థానిక ఏకే ప్యాలెస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మరియు భువనగిరి శాసనసభ్యులు కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. .ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో తయారు చేసిన బొమ్మ ను బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలను సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ . ఎండి మజార్ పిట్టల బాలరాజ్ యాదగిరి గంగ శీను ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాలను అభినందించిన హెచ్.సి.యు. వీసీ. బి.జె. రావు



**కొండమల్లేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):** పంబాల కులానికి ప్రత్యేకమైన సంప్రదాయ కళా రూపమైన పంబ కళపై నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతాలు జరిపిన లోతైన పరిశోధనకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి విశేష అభినందనలు లభించాయి. పంబాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను సాంప్రదాయ కళల దృష్టికోణంలో విశ్లేషిస్తూ ఈ పరిశోధన నూతన కోణాన్ని ప్రతిపాదించింది. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన పంబాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రంగా తీసుకుని, పర్వతాలు పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, నాణ్యమైన విద్య, శాశ్వత పరిష్కారాల వంటి అంశాలను విశ్లేషించారు. పంబ కళలను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా పంబాల వంటి వెనుకబడిన కులాలకు ఆదాయ వనరులు కలిగే అవకాశం ఉందని, తద్వారా వారసత్వ కౌశల్యాలు కాపాడబడతాయని ఈ పరిశోధనలో పేర్కొనబడింది. ఆర్థిక స్థిరత పెరిగితే పౌష్టికాహార సమస్యలు తగ్గిపోతాయని, విద్యా అవకాశాలు పెరిగితే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పట్టణీకరణ నేపథ్యంలో వంశ పారంపర్యంగా వస్తున్న కళలు రూపాంతరం చెందుతున్న పరిస్థితిలో వాటిని రక్షించటం అత్యవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. ఈ పరిశోధనను పూర్తిగా పరిశీలించిన అనంతరం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. జె. రావు ఈ అధ్యయనం ప్రజల జీవనవిధానాన్ని, వారసత్వ కళలను అభివృద్ధి లక్ష్యాల దృష్టిలో నిలుపుతూ చేసిన అరుదైన ప్రయత్నం అని ప్రశంసించారు. తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు ఈ పరిశోధనను సాంప్రదాయ కళల పరిరక్షణకు మార్గదర్శిగా నిలుస్తుంది అని అభివర్ణించారు. పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించిన డాక్టర్ దార్ల వెంకటేశ్వరరావు ఈ అధ్యయనం విచారశీల అధ్యయనాలకు ఓ మైలురాయి అని అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశంలో పర్యటించి నిబద్ధతతో ఈ పరిశోధనను పూర్తి చేసినందుకు పర్వతాలను విశ్వవిద్యాలయ వర్గాలు హృదయపూర్వకంగా అభినందించాయి. సాంప్రదాయ కళలను ఆధారంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో వాటి పాత్రను ఆవిష్కరించే ఈ తరహా పరిశోధనలు అట్టడుగు వర్గాల చైతన్యానికి ప్రేరణగా నిలవనున్నాయని విద్యావేత్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర లైలా అగ్రికల్చర్ విద్యార్థులు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం వాళ్ళ ఆధ్వర్యంలో డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు,వాళ్ళు వివరిస్తూ డెంగ్యూ, మలేరియా రెండూ దోమల ద్వారా వ్యాపించే తీవ్రమైన వ్యాధులు.వీటి లక్షణాలు దాదాపు ఒకదానికొకటి పోలి ఉంటాయి.అయితే, రెండింటికి మాత్రం వివిధ పద్ధతుల్లో చికిత్స అందిస్తారు.వర్ష కాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది.ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన జీవి దోమనే,ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతుంది దోమకాటు వల్లే, అందుకే ఈ చిన్న జీవి చాలా ప్రమాదం. దోమల వల్ల రకరకాల అనారోగ్యాలు వస్తాయి.దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి రోగాలు వస్తాయి. వీటికి సకాలంలో చికిత్స అందించకపోతే తీవ్రమైన పరిస్థితులు ఎదురుకోవాలి. నిజానికి డెంగ్యూ, మలేరియా రెండూ దోమల ద్వారా వ్యాపించే తీవ్రమైన వ్యాధులు,ఈ రెండింటి మధ్య తేడా తెలుసుకోవడం చాలా ముఖ్యం.

?డెంగ్యూ ఒక అంటు వ్యాధి ఇది ఏడిస్ ఈజిప్టి అనే దోమ కుట్టడం వల్ల వ్యాపిస్తుంది.నిజానికి ఈ దోమలు పగటిపూట,సాయంత్రం వేళ ఎక్కువ యాక్టివ్‌గా ఉంటాయి,డెంగ్యూను ఎముకలు విరిచే జ్వరం అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఈ సమయంలో ఎముకల్లో భరించలేని నొప్పి ఉంటుంది.చాలా సందర్భాల్లో ప్లేట్‌లేట్ కౌంట్ వేగంగా పడిపోతుంది.ఇది పరిస్థితిని తీవ్రతరం చేస్తుంది.డెంగ్యూ లక్షణాలు



అకస్మాత్తుగా అధిక జ్వరం (104 డిగ్రీల వరకు ఉండవచ్చు)
తీవ్రమైన శరీర నొప్పులు, కండరాలు, కీళ్ల నొప్పులు
శరీరంపై దద్దుర్లు,కళ్ళ వెనుక నొప్పి, అలసట - వారాల తరబడి ఉంటుంది
వికారం,వాంతులు

**మలేరియా అంటే ఏంటి?**
మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది. ఇది సోకిన ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా ప్రజలకు వ్యాపిస్తుంది. దోమ కాటు తర్వాత 3 నుంచి 4 రోజుల తర్వాత ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. మలేరియా దోమ రాత్రిపూట చురుగ్గా ఉంటుంది. మలేరియాకి సకాలంలో చికిత్స అందించకపోతే తీవ్ర పరిస్థితులు ఉంటాయి. మూత్రపిండాల వైఫల్యం, మరణానికి కూడా పరిస్థితి దారి తీయవచ్చు. అందుకే అలర్ట్‌గా ఉండాలి.మలేరియా లక్షణాలు
అధిక జ్వరం - వస్తూ పోతూ ఉంటుంది
తీవ్ర తలనొప్పి, కండరాల నొప్పులు
వికారం, వాంతులు, అలసట తీవ్రంగా ఉంటుంది.
వణుకు కూడా ఉంటుంది.
చెమటలు పట్టడం

**చికిత్స ఏంటి?**
డెంగ్యూ- దీనిని మైక్రోస్కోపిక్ పరీక్ష లేదా %చీు%1 యాంటిజెన్ పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు. ఇది వైరల్ వ్యాధి.. దీనిని యాంటీ-వైరల్ మందులతో పూర్తిగా నయం చేయలేం. సహాయక చికిత్స (పారాసెటమాల్, హైడ్రేషన్, విశ్రాంతి) సిఫార్సు చేయబడింది. తగినంత నీరు, విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. మలేరియాను యాంటిజెన్, యాంటీబాడీ పరీక్షల ద్వారా గుర్తిస్తారు. రోగులకు చికిత్స కోసం యాంటీ-మలేరియా మందులు ఇస్తారు.

**మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి?**
డెంగ్యూ అయినా,మలేరియా అయినా, రెండింటికీ నివారణ చర్యలు దాదాపు ఒకేలా ఉంటాయి.ఇంటి పరిసరాలు,వాతావరణం శుభ్రంగా ఉండాలి. నీటిని ఎక్కువ నిల్వ చేయకూడదు.ఎందుకంటే దోమలు ఎక్కువగా నీటిలోనే వృద్ధి చెందుతాయి. దోమల తెరలు,దోమల్ని నివారించే చిట్కాలు పాటించాలి.కిటికీలు,తలుపులకు దోమ తెరలు అమర్చండి.దీంతో ఇంట్లోకి దోమలు రాకుండా నివారించవచ్చు.చివరగా డెంగ్యూ, మలేరియా రెండూ ప్రమాదమే.అందుకే లక్షణాలు సకాలంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుని ముప్పు నుంచి తప్పించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి, మండల ఏఈఓ దుర్గాభవాని, ఉపాధ్యాయులు షేక్ మస్తాన్,అశోక్ రెడ్డి,ఎస్ కె అబ్దుల్ నజీర్, రషీద్,ఎన్ శ్రీనివాస్,షేక్ జాన్ బి బేగం మరియు ఆంధ్ర లైలా కాలేజ్ అగ్రికల్చర్ విద్యార్థులు కె పద్మావతి, పి సుస్మిత,డి నేహ ప్రియాంక,డి శరణ్య,కె హారిక, పి పూజిత మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకై కఠిన చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్..



**మిర్యాలగూడ, ఆగస్టు 6 (జనంసాక్షి)**
విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ లకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకోవాలని డీవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ యువ తకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్) కమిటి అధ్వర్యంలో తడకమళ్ళ గ్రామం లో ర్యాలీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ను నిర్మూ లించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలని అనేకమంది విద్యార్థులు యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నా రని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా గంజాయి డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్,పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై వెంకటేశ్వర స్వామి

# ఆశీస్సులు ఉండాలి

## పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరీకుంట తండా గ్రామంలో బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ బర్మ స్వామి నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ట, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు చందు సాద్ స్వామి, బావోజిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గౌరికుంట తండా గ్రామంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ దేవాలయ ప్రారంభం సందర్భంగా కఠిన ఉపవాస దీక్షలు పాటించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామావత్ కృష్ణ నాయక్, కృష్ణ, జైల్ సింగ్, రమేష్, శివ, రాజు, కొర్ర నాగరాజు, గిరి, చిన్న, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తల్వార్ తాతకు సన్మానం:డాక్టర్ తోట నరసింహ చారి



**మునుగోడు ఆగస్టు 06 (జనం సాక్షి):**
మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలు ఘనంగా కళాకారుల సంస్కృతిక వేడుకలనడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన తల్వార్తాతకు డాక్టర్ తోట నరసింహ చారి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**





రామన్నపేట, ఆగస్టు 6 (జనంసాక్షి): రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం బుధవారం రామన్నపేట పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని.. అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20 శాతం నుంచి 30 శాతం కమీషన్లు వస్తాయని.. అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, రామన్నపేటలో కాలేజీ బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ప్రభుత్వ నాయకుల జీతాలకు పెట్టుకోండి ట్రస్ట్ బ్యాంక్ ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని.. ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్రంలో కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస్టల్లో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేసి ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేసి విద్యార్థుల అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేని ఎడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తా రోకోలు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అట్టుడికి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, మోటే నవీన్, మాదం లింగస్వామి, మైపాల్ రెడ్డి, రజాక్, ఉపేందర్,దీపక్, ప్రవీణ్, వైష్ణవి, రమాదేవి, విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల ప్రాజెక్టులోఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన, చిన్నారులకు అన్నప్రసన, అక్షరాభ్యాసం**



**వేములపల్లి, మాడ్గులపల్లి, ఆగస్టు 06(జనంసాక్షి):** ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి వేములపల్లి మండలాలలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్స వాలు విజయవంతంగా కొనసాగుతున్నా యి. బుధవారం మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ 1, చెర్వుపల్లి అంగన్వాడీ కేంద్రంతో పాటు వేములపల్లి మండల కేంద్రంలోని వేములపల్లి 3 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి హిందువుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్ర మం లో అంగన్వాడీ మాడ్గులపల్లి సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి. వేములపల్లి సెక్టర్ సూపర్వైజర్ పరిమి రజిని ఐసిపిఎస్ కౌన్సిలర్ రమణి,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కలిగించారు. తల్లిపాలు బిడ్డ కి మొదటి టీకా అని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డ కి రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పసిబిడ్డలకు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని 7 వ నెలల తదుపరి అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంద న్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల లోని చిన్నారులకు అక్షరాభ్యాసం . అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన చైల్డ్ లైన్ 1098 రక్షణ, పోషణ శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆగా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్,అంగన్వాడీ టీచర్లు షకీరా బాను,హేమలత, పద్మ ,నాగమణి, సునంద, రజిత, శశికళ, వరలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య ఎ ఎన్ఎం లు వణజాత, శైలజ, కవిత, ఆయాలు సోమ మ్మ, వినోద,ఆశవర్కర్లు కోటమ్మ,సావిత్రి, లతో పాటుఅంగన్వాడీ తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం ,సంక్షేమ రంగాన్నీ గాలికి వదిలేసి గాలిమోటర్లో డీల్లి తిరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు**



**మిర్యాలగూడ, ఆగస్ట్ 6 (జనంసాక్షి)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 30 నుంచి ఆగస్టు 6 వరకు సంక్షేమ హాస్టళ్ళసంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా పట్టణంలో 3000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు హాజరై మాట్లాడుతూ గత 8 రోజులపాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎండల్లో ఎండుకుంటూ ,వానల్లో తడుచు కుంటూ విద్యార్థుల సమస్యలను అధ్య యనం చేసిన నల్గొండ జిల్లా కమిటీకి యాత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావా లని ఎన్నికల సమయంలో అనేక మాటలు చెప్పిన ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చిన తర్వాత గాలి మోటర్ లో తిరుగు తూ విద్య, సంక్షేమ రంగాలను గాలికి వదిలేసి పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, ఏ మాత్రం పట్టించుకోకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ విద్యార్థులు తమ సర్టిఫికెట్ల కోసం కాలేజీకి వెళితే స్కాలర్షిప్ రాదు ఫీజు కట్టాలని అంటే మానసికంగా ఇబ్బంది పడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి దున్నపోతు మీద వాన కురిసినట్టు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గురుకులాలను కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలను అభివృద్ధి చేయకుండా వందల కోట్లతో ఎన్నింటి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అనేక అవినీతి అక్రమాలకు కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం తాపాత్రయ పడుతున్న తప్ప విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కన్నతల్లికి అన్నం పెట్టకుండా పినతల్లికి బంగారు గాజులు చేపిస్తుందంటే నమ్ము దామని ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయకుండా ఉన్న విద్య సంస్థలను అభివృద్ధి చేయకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 5000 మందిని ఒకే చోట ఉంచి చదివించడం ఏ విధంగా సాధ్యమైతుందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడా కట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలకు విద్యార్థులు కానీ సిద్ధం చేస్తామని బలమైన పోరాటాలు నడిపి స్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్,%ఖఎూా% రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎఫ్ఐ నాయకులు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య,కోరే రమేష్, ముస్కురవిందర్, మారుపాక కిరణ్, స్పందన, జగదీష్ జగన్ నాయక్, వీరన్న, సంపత్ ప్రసన్న రాకేష్ భార్గవ్ ప్రణిత్, సూర్య, రమేష్, వినోద్, సిద్ధు, శంకర్ సూర్య రమేష్ మణి తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలకు త్రీ మెన్ కమిటీ క్లీన్ చిట్

**కక్ష సాధింపు చర్యలతో ఆరోపణలు**

**కోదాడ, ఆగస్టు 6 (జనం సాక్షి):** గత 15 సంవత్సరాలుగా పలువురు తన వ్యాపార విద్యాసంస్థలను అబాసు పాలు చేస్తూ తనను తన కుటుంబ సభ్యులను మానసిక హింసకు గురి చేస్తూ, హత్యా యత్నానికి ప్రయత్నించారని పారిశ్రామిక వేత్త, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం కిట్స్ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2006లో కళాశాల నిర్వహణకు తప్పుడు అనుమతులు తెచ్చిన గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ లు ఇప్పుడు తనపై తప్పుడు దృవ పత్రాలతో కళాశాల అనుమతి తెచ్చానని తమ కళాశాలను అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు.తాను ఏఐసీటీఈ కి తప్పును సరిదిద్ది వాస్తవ దృపత్రాలను సమర్పించాన ని అయినప్పటికీ తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. గతం లో వారు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులలో ఆర్థిక సాయం అందించే విషయా న్ని గుర్తు చేశారు.. ఏఐసిటీఈ, జేఎన్టీయూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా, ఈ అంశాలపై నిజనిర్ధారణ చేయుటకు ఏఐసిటిఈ ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని దాని ఎదుట ఇరువురు అభిప్రాయాలను, సంబంధిత పత్రాలను సమర్పించగా సదరు కమిటీ క్లీన్ చీట్ ఇస్తూ, వారు కావాలని కళాశాల పై ఆరోపణలు చేస్తున్నట్టు ఇచ్చిన నివేదికను విలేకరులకు చూపించారు. హైకోర్టులో సైతం తనకు సానుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తనపై వ్యక్తిగత ఆర్థిక ఆరోపణలు చేస్తున్న గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్, వెంపటి వెంకటేశ్వరరావు లు తమ వద్ద ఉన్న ఆధారాలతో నిజాయితీగల మధ్యవర్తుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకునేందుకు గురు, శుక్రవారం లో కోదాడలోని తన మిల్లు ఆవరణలో కుటుంబ సమేతంగా సిద్ధంగా ఉన్నానని విలేకరులకు స్పష్టీకరించారు. గురువారం వెంపటి వెంకటేశ్వరరావు సంబంధిత వ్యాపారాలకు సంబంధించిన గతంలో పెద్దమనుషులుగా వ్యవహరించిన వారితో, శుక్రవారం రమణారెడ్డి సంబంధిత సంస్థలకు సంబంధించి గతంలో పెద్దమనుషుల గా వ్యవహరించిన వారితో రావాలన్నారు.

